www.tmedia.net.in
10 ANNIVERSARY Celebration

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 229
పేజీలు : 3

శనివారం
21.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



పాఠకులకు, ప్రకటన కర్తలకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు
రాజకీయ పార్టీల కార్యకర్తలకు, నాయకులకు,
ప్రజాప్రతినిధులకు, కళాకారులకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు మరియు
ముస్లిం సోదరీ, సోదరులందరికీ
రంజాన్ శుభాకాంక్షలు

Eid Mubarak


epaper:tmedia.net.in
MEDIA
టీ-మీడియా
సామాజికం... ప్రజల పక్షం


# భట్టి బడ్జెట్

# రూ.3,24,234 కోట్లు








## ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు

## రైతు భరోసాకే రూ.18వేల కోట్లు

**టీ మీడియా,మార్చి20,హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్?లో సంక్షేమానికి పెద్దపీట వేసింది. దీనిలో భాగంగా ఆరు గ్యారంటీలకు రూ. 50,713 కోట్లను కేటాయించింది. ఈసారి పద్దు?లో రైతుభరోసాకు రూ. 18 వేల కోట్లను కేటాయించింది. దీనికి సంబంధించిన పూర్తి అంశాలపై అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఏయే పథకానికి ఎంతెంత కేటాయించారంటే.

### రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు

దేశానికి అన్నం పెడుతున్న రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా తమ ప్రభుత్వం భావిస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వ్యవసాయ దిగుబడులలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. రైతులకు పెట్టుబడి సహాయం కోసం ప్రతి సీజన్?కు ఎకరాకు రూ.6,000 చొప్పున రెండు పంటలకు కలిపి సంవత్సరానికి రూ.12,000 సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ బడ్జెట్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ.23,179 కోట్లు ప్రతిపాదిస్తున్నామన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5,500 కోట్లు

ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండడం వారి ఆత్మ గౌరవానికి చిహ్నంగా ఉంటుంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం "ఇందిరమ్మ ఇళ్లు" అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద ప్రభుత్వం 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. బడ్జెట్?లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.5,500 కోట్లు కేటాయిస్తామన్నారు.

### మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు

కాంగ్రెస్? ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పరచిన మొదటి వాగ్దానం ఉచిత బస్సు ప్రయాణమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రతిరోజు రాష్ట్రంలోని 34 లక్షల 37 వేల మంది ఆడబిడ్డలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు 269 కోట్ల 68 లక్షల ఉచిత ప్రయాణాలు చేసి, దాదాపు రూ.9,222 కోట్లు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఈ సంవత్సరం మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.

### గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు

గృహజ్యోతి పథకం ద్వారా సుమారు 53 లక్షల 9 వేల పేద, మధ్య తరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని భట్టి పేర్కొన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 10.97 కోట్ల సున్నా బిల్లులు జారీ చేశామన్నారు. కాగా ఈ సంవత్సరానికి గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

### విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు

రాష్ట్ర యువతకు సురక్షితమైన విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్‌కామ్ ద్వారా యూఏఈ, జర్మనీ, జపాన్, యూకే, కెనడా వంటి 16 దేశాలలో సుమారు 13,930 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా నూతనంగా "సీ.ఎం. ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం" ను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ బడ్జెట్?లో కార్మిక సంక్షేమ శాఖకు రూ.998 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు.

### చేయూతలో నూతన పెన్షన్లు

చేయూత పథకానికి అర్హులైన వారికి 2 లక్షల నూతన పెన్షన్లను మంజూరు చేస్తున్నామన్నారు. నేటి బడ్జెట్?లో చేయూత పథకానికి రూ.14,861 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. విజయ డెయిరీపై ప్రత్యేక దృష్టి : వ్యవసాయ అనుబంధ పాడి రంగం ప్రత్యేకించి పాల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించడం ద్వారా పాడి రైతుల ఆదాయం మెరుగుపరించేందుకు పశు సంవర్ధక శాఖకు రూ.1,529 కోట్ల రూపాయలు ప్రతిపాదించింది. ఇటీవల కాలంలో తెలంగాణలో ప్రత్యేకించి హైదరాబాద్ జంట నగరాల్లో కల్తీ పాల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన పాలు సరఫరా లక్ష్యంగా విజయ డెయిరీని బలోపేతం చేసి లాభాలబాటలోకి తీసుకు రావాలన్నది సర్కారు లక్ష్యంగా నిర్ణయించుకుంది. దేశానికి అన్నం పెడుతున్న రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా భావిస్తున్నారంటూ భట్టి చెప్పుకొచ్చారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వ్యవసాయ దిగుబడులలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

### విజయ డెయిరీపై ప్రత్యేక దృష్టి


వ్యవసాయ అనుబంధ పాడి రంగం ప్రత్యేకించి పాల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించడం ద్వారా పాడి రైతుల ఆదాయం మెరుగుపరించేందుకు పశు సంవర్ధక శాఖకు రూ.1,529 కోట్ల రూపాయలు ప్రతిపాదించింది. ఇటీవల కాలంలో తెలంగాణలో ప్రత్యేకించి హైదరాబాద్ జంట నగరాల్లో కల్తీ పాల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన పాలు సరఫరా లక్ష్యంగా విజయ డెయిరీని బలోపేతం చేసి లాభాలబాటలోకి తీసుకు రావాలన్నది సర్కారు లక్ష్యంగా నిర్ణయించుకుంది. దేశానికి అన్నం పెడుతున్న రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా భావిస్తున్నారంటూ భట్టి చెప్పుకొచ్చారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వ్యవసాయ దిగుబడులలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.


# అక్షర చిట్‌ఫండ్ చైర్మన్ అరెస్టు

## ఎస్పీ అఖిల్ మహాజన్



**టీ మీడియా,మార్చి20,ఆదిలాబాద్:**

చిట్టీల పేరిట డిపాజిట్లు సేకరించి మోసానికి పాల్పడిన అక్షర చిట్‌ఫండ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పేరాల శ్రీనివాసరావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు.హనుమకొండ జిల్లా వడ్డేపల్లికి చెందిన శ్రీనివాసరావు 2009లో సొంతంగా చిట్‌ఫండ్ వ్యాపారం మొదలుపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో చిట్టీ స్కీంలను ప్రారంభించారు. వందల మంది నుంచి భారీ మొత్తంలో డిపాజిట్లు సేకరించారు. గడువు ముగిసిన తర్వాత ఖాతాదారులకు తిరిగి డబ్బులు చెల్లించకుండా ఆర్థిక మోసాలకు పాల్పడ్డారు. ఆదిలాబాద్ టూటౌన్ పరిధిలోనే 12 కేసులు నమోదవగా బాధితులకు రూ.1.11కోట్లు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రంలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో 96 చీటింగ్ కేసులు నమోదు కావటంతో ఆరు నెలలుగా తప్పించుకు తిరుగు తున్నారు. పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఆదిలాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేశారు. శ్రీనివాసరావుకు కరీంనగర్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్‌లో ఆస్తులు ఉన్నాయని.. వాటిలో ఇప్పటికే కొన్ని జప్తు కాగా మిగతా వాటిని కూడా చట్టపరంగా జప్తునకు చర్యలు తీసుకుంటా మన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఢిల్లీ సీఎం

**టీ మీడియా,మార్చి20, న్యూఢిల్లీ:**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా శుక్రవారం 300 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. దీనితో ఢిల్లీ రవాణా సంస్థ) బస్సుల సంఖ్య 6,100కు చేరింది. డీటీసీ నష్టాలను తగ్గించడానికి, ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రేఖా గుప్తా తెలిపారు. "మేము మొత్తం డీటీసీ వాహన సముదాయాన్ని ఎలక్ట్రిక్ వాహనాల బస్సులుగా మారుస్తాము. ఢిల్లీ ప్రభుత్వం 'లాస్ట్-మైల్ కనెక్టివిటీ' దిశగా కృషి చేస్తోంది. గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈవీ రాయితీ మొత్తాన్ని కూడా ప్రభుత్వం విడుదల చేస్తోంది," అని ఢిల్లీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా, నిత్య ప్రయాణికులకు ప్రాంతీయ అనుసంధానాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో, గుప్తా నానక్సర్, ఘజియాబాద్‌లను కలిపే ఒక కొత్త అంతర్రాష్ట్ర బస్సు సర్వీసును కూడా ప్రారంభించారు.ముఖ్యమంత్రి, ఢిల్లీ రవాణా సంస్థకు చెందిన ఒక కొత్త కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. ఇది పరిపాలనా సామర్థ్యాన్ని, నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని ఆశిస్తున్నారు. మరో కీలక ప్రకటనలో, 2023 నుండి మూసివేయబడి ఉన్న ఈవీ ప్రోత్సాహక పోర్టల్‌ను ఢిల్లీ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. పెండింగ్‌లో ఉన్న రూ.24 కోట్ల సబ్సిడీలను, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా ఇప్పుడు 12,877 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్యాబినెట్ మంత్రి పంకజ్ కుమార్ సింగ్, ఎమ్మెల్యే తర్విందర్ సింగ్ మార్వా, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.



## చమురు శుద్ధి కేంద్రంపై

# ఇరాన్ దాడి

## శత్రువుల దెబ్బతీయాలని ఖమేనీ పిలుపు

**టీ మీడియా,మార్చి20, న్యూఢిల్లీ:**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఘర్షణలు ఇప్పుడు గల్ఫ్ దేశాల వరకు కూడా విస్తరించాయి. డ్రోన్ దాడులు, వైమానిక దాడులు, సైనిక కదలికలు ఒకదాని వెంట ఒకటి జరుగుతుండటంతో పరిస్థితి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ శత్రు దేశాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శత్రువుల భద్రతను దెబ్బతీయాలని పిలుపునిస్తూ ఆయన పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌ను ఇజ్రాయెల్ హతమార్చిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఘర్షణలో మొదటి రోజే ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందినట్లు సమాచారం. అనంతరం ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆయన ఇప్పటివరకు ప్రజల ముందుకు రాలేదు. దాడుల్లో గాయపడి ఉండవచ్చని అమెరికా, ఇజ్రాయెల్ అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ఆయన సందేశాలు ప్రకటనల రూపంలోనే వెలువడుతున్నట్లు భావిస్తున్నారు. ఇక గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. కువైట్‌లోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం మినా అల్-అహ్మదీపై ఇరాన్ వరుసగా డ్రోన్ దాడులు చేసింది. రంజాన్ సందర్భంగా జరిగిన ఈ దాడుల్లో భారీ అగ్నిప్రమాదం సంభవించినప్పటికీ ప్రాణనష్టం జరగలేదని కువైట్ అధికారులు తెలిపారు. అదే సమయంలో కువైట్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పైనా ఇరాన్ దాడులు చేసినట్లు సమాచారం. ఈ దాడుల్లో జరిగిన నష్టంపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడ కాలేదు. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన మౌలిక సదుపాయాలన్నీ తమ లక్ష్యమని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ స్పష్టం చేసింది. ఇరాన్ దాడుల ప్రభావం బహ్రెయిన్ వరకు కనిపించింది. అక్కడ ఓ గిడ్డంగి డ్రోన్ దాడితో అగ్నికి ఆహుతైంది. అయితే



మిగతా 3లో..

# కేరళ అసెంబ్లీ ఎన్నికలు

- నామినేషన్ దాఖలు చేసిన సీఎం పినరయి విజయన్
- ఏడోసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ



**టీమీడియా,మార్చి20, కన్నూరు :**

కేరళ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 9న జరగనున్నాయి. ఈ క్రమంలోనే గురువారం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కన్నూరు జిల్లాలోని ధర్మదం నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. విజయన్ గురువారం తలస్సేరి సబ్? రిజిస్ట్రార్? కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. కన్నూర్ రిజిస్ట్రార్ ఏబీ సత్యన్ ఈ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీఎం కీలక నేతలు కూడా హాజరయ్యారు.

### ఏడోసారి అసెంబ్లీ పోటీ-గాంధీ భవన్ మహిళల సహాయం

విజయన్ తన రాజకీయ జీవితంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది ఏడోసారి. గతంలో కుతుపరంబ నుంచి మూడు సార్లు, పయ్యన్నూర్ నుంచి

మిగతా 3లో..

## 'తెలంగాణ ప్రజా జాగృతి'

# కవిత కొత్త పార్టీ

## డాడీ, మోడీ, చిన్న మోడీపై పోరాటం



**టీమీడియా,మార్చి20 , హైదరాబాద్ బ్యూరో :**

'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కల్వకుంట్ల కవిత త్వరలో పార్టీ ప్రారంభించనుంది. ఇప్పటికే పార్టీ పేరు నమోదు కోసం జనవరి 23న కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈసీ దీనిపై నిర్ణయం తీసుకోవడం ఆలస్యం చేస్తోందని ఆరోపిస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయడంతో ఈ విషయం వెలుగుచూసింది.

### పక్కన పెట్టిన ఈసీ

ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్? 29ఎ కింద రాజకీయ పార్టీ నమోదు కోసం చేసిన తన దరఖాస్తును కేంద్ర ఎన్నికల సంఘం వేగంగా పరిశీలించి నిర్ణయం వెలువరించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే పార్టీ రిజిస్ట్రేషన్ చేయడానికి అప్లికేషన్?లో చాలా లోపాలున్నాయంటూ కవితకు ఫిబ్రవరి 23నే సమాచారం పంపామని ఈసీ తరఫు న్యాయవాది

మిగతా 3లో..

# ఎల్‌పీజీ బుకింగ్స్ తగ్గిపోయింది

## దేశవ్యాప్తంగా సరిపడా స్టాక్ : కేంద్రం

**టీ మీడియా,మార్చి20, న్యూఢిల్లీ :**
ప్రజలు ఆందోళనతో ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవడం తగ్గిపోయిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ వెల్లడించింది. గురువారం రోజు కేవలం 55 లక్షల ఎల్‌పీజీ సిలిండర్లనే బుక్ చేసుకున్నారని తెలిపింది. శుక్రవారం కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త విలేకరుల సమావేశంలో ఈవివరాలను పెట్రోలియం, సహజ వాయువు శాఖ జాయింట్ సెక్రెటరీ సుజాత శర్మ చెప్పారు. దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్ల సప్లైలో ఎలాంటి కొరతా లేదని ఆమె తేల్చి చెప్పారు. భారతదేశ అవసరాలకు సరిపడా ఎల్‌పీజీ వంటగ్యాస్ నిల్వలు ఉన్నాయని, ఏ ఒక్క వంటగ్యాస్ సప్లై ఏజెన్సీలోనూ స్టాక్ అయిపోవడం అనేది జరగలేదన్నారు. అయితే ఇప్పటికీ ఎల్‌పీజీ అంశం కొంత ఆందోళనకరంగానే ఉందని సుజాత శర్మ పేర్కొన్నారు.

**గతవారం 11,300 టన్నుల కమర్షియల్ సిలిండర్ల సప్లై**
"పశ్చిమాసియా యుద్ధం మొదలు కావడానికి ముందు దేశంలో రోజూ సగటున 50 లక్షల నుంచి 55 లక్షల ఎల్‌పీజీ వంటగ్యాస్ సిలిండర్లు బుక్ అయ్యేవి. వంటగ్యాస్ కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో ప్రజలు మార్చి 13న ఏకంగా 87.7 లక్షల సిలిండర్లను బుక్ చేసుకున్నారు. కానీ ఈవిధమైన ప్యానిక్ బుకింగ్ తగ్గిపోయి, గురువారం నాటికి 55 లక్షలకు చేరింది. గత రెండువారాల వ్యవధిలో దేశంలో ఎల్‌పీజీ వంటగ్యాస్ ఉత్పత్తిని 40 శాతానికిపైగా పెంచాం. పశ్చిమాసియా యుద్ధం మొదలైన తొలినాళ్లలో వాణిజ్య సిలిండర్ల సప్లైను కొన్నిరోజులు ఆపాం. కానీ ఆ తర్వాత వాణిజ్య సిలిండర్ల కస్టమర్ల గ్యాస్ అవసరాలను ఐదోవంతు మేర తీర్చడం మొదలుపెట్టాం. గతవారం రోజుల వ్యవధిలో వాణిజ్య సిలిండర్ల కస్టమర్లకు 11,300 టన్నుల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్లను సప్లై చేశాం. ఈనేపథ్యంలో దేశంలోని 15 ప్రాంతాల్లో 13,700 మంది కొత్తగా పీఎన్‌జీ పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారు. మరో 7వేల మంది వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల కస్టమర్లు కూడా పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్లకు మారిపోయారు" అని సుజాత శర్మ వెల్లడించారు.

**ప్రీమియం కేటగిరీ పెట్రోలు ధరల పెంపు**
"ఎల్‌పీజీ సిలిండర్ల కొనుగోలుకు డోర్ డెలివరీ సిస్టమ్ లాంటి సరైన మార్గాలనే కస్టమర్లు అనుసరించాలి. ప్రీమియం కేటగిరీ పెట్రోలు ధరలు మాత్రమే పెరిగాయి. ఈమేరకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయాన్ని తీసుకున్నాయి. సాధారణ పెట్రోలు, డీజిల్ ధరలు మారలేదు" అని సుజాత శర్మ స్పష్టం చేశారు.

**ఒక్కరోజే దేశవ్యాప్తంగా 4,500 సోదాలు**
"ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్‌ను వినియోగించే కస్టమర్ల వైఖరిలో చాలా మార్పు వచ్చింది. 7.5 లక్షల మంది ఎల్‌పీజీ యూజర్లు పీఎన్‌జీ పైప్డ్ గ్యాస్‌కు మారిపోయారు. ఇంధన సప్లైలను పర్యవేక్షించేందుకు దేశవ్యాప్తంగా పర్యవేక్షణా యంత్రాంగాలను బలోపేతం చేశాం. 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కంట్రోల్ రూంలు, జిల్లా మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇంధన సరఫరాలో అవకతవకలను అడ్డుకునేందుకు కఠినమైన చర్యలను తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గురువారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 4,500 సోదాలు నిర్వహించారు. ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 1100 రైడ్స్ చేశారు. దేశంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీ) 1800 ఆకస్మిక తనిఖీలను నిర్వహించాయి" అని పెట్రోలియం, సహజ వాయువు శాఖ జాయింట్ సెక్రెటరీ సుజాత శర్మ తెలిపారు.




**చమురు, ఎల్‌పీజీ సప్లైలకు ఆ మినహాయింపు**
ఎల్‌పీజీ వంటగ్యాస్, ముడి చమురు సప్లైలకు ఊరటనిచ్చే చర్యలను చేపడుతున్నట్లు కేంద్ర నౌకాయాన శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఇందులో భాగంగా ముడి చమురు, ఎల్‌పీజీ సప్లైలకు మార్చి 14 నుంచి 31 వరకు గ్రౌండ్ ఛార్జీలు, రీఫర్ ఛార్జీల నుంచి మినహాయింపును కల్పిస్తూ న్యూ మంగళూర్ పోర్టు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.

**గల్ఫ్‌లో ఆరుగురు భారతీయుల మృతి**
పశ్చిమాసియా యుద్ధం వల్ల గల్ఫ్ దేశాల్లో ఇప్పటివరకు ఆరుగురు భారతీయులు చనిపోగా, ఒకరి ఆచూకీ గల్లంతైందని విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్ మహాజన్ శుక్రవారం వెల్లడించారు. చనిపోయిన భారతీయుల భౌతిక కాయాలను వీలైనంత త్వరగా దేశానికి తీసుకొచ్చేందుకు, ఆయా దేశాల అధికార వర్గాలతో అక్కడి భారత ఎంబసీలు సమన్వయం చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆచూకీ గల్లంతైన భారతీయుడిని గుర్తించే దిశగానూ ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. సౌదీ అరేబియా, ఒమన్, ఇరాక్, యూఏఈలలోని భారత ఎంబసీలు ఈ అంశాలపై పూర్తి ఫోకస్ పెట్టాయని అసీమ్ ఆర్ మహాజన్ చెప్పారు.

**3 లక్షల మంది భారతీయులు తిరిగొచ్చేశారు**
గల్ఫ్ దేశాల నుంచి విమాన సర్వీసులు క్రమంగా పెరుగుతున్నాయని, పెద్దసంఖ్యలో భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి వస్తున్నారన్నారు. ఫిబ్రవరి 28న పశ్చిమాసియా సైనిక ఘర్షణ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 3 లక్షల మంది భారతీయులు గల్ఫ్ దేశాల నుంచి వచ్చేశారని ఆయన పేర్కొన్నారు. కానీ ఇప్పటికీ యూఏఈ నుంచి భద్రతా పరిస్థితుల ప్రాతిపదికన పరిమిత స్థాయిలోనే నాన్ షెడ్యూల్డ్ విమాన సర్వీసులను నడుపుతున్నారని అసీమ్ ఆర్ మహాజన్ తెలిపారు. శుక్రవారం రోజు దాదాపు 90 విమానాలు యూఏఈలోని వివిధ ఎయిర్‌పోర్టుల నుంచి భారత్‌కు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇక ఒమన్, సౌదీ అరేబియాల నుంచి భారత్‌కు విమాన సర్వీసులు కొనసాగుతున్నాయని, ఖతర్ గగనతలం పాక్షికంగా తెరుచుకుందని పేర్కొన్నారు. శుక్రవారం రోజు భారత్‌కు 10 నాన్ షెడ్యూల్డ్ విమాన సర్వీసులను ఖతర్ ఎయిర్‌వేస్ నడిపే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

**తెరుచుకోని కువైట్, బహ్రాయిన్ గగనతలాలు**
ఇప్పటికీ కువైట్, బహ్రాయిన్ గగనతలాలు మూసివేసి ఉన్నాయన్నారు. కువైట్ ఎయిర్ వేస్ సౌదీ అరేబియాలోని అల్ ఖైసుమా హాఫర్ అల్ బాతిన్ ఎయిర్‌పోర్టు నుంచి భారత్‌లోని కొచ్చికి శుక్రవారం తొలి విమాన సర్వీసును నడిపే అవకాశం ఉందని అసీమ్ ఆర్ మహాజన్ తెలిపారు. బహ్రాయిన్‌కు చెందిన గల్ఫ్ ఎయిర్ సైతం సౌదీ అరేబియాలోని దమ్మమ్‌లో ఉన్న కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నుంచి భారత్‌కు విమాన సర్వీసులను కొనసాగిస్తుందన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

- అదనపు కలెక్టర్ నగేష్

**టీ మీడియా మార్చి 20, టేక్మాల్ ప్రతినిధి:**
విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అదనపు కలెక్టర్ ఎరువులు, గ్యాస్ నిల్వలపై ఆరాప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన టేక్మల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కేజీవీబీ పాఠశాల, ఆగ్రో సేవా కేంద్రం, గ్యాస్ గోదాములను ఆయన తనిఖీ చేశారు.





**నాణ్యమైన విద్య, వైద్యం లక్ష్యం**
టేక్మల్ కేజీవీబీ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడి స్టోర్ రూమ్, కిచెన్ షెడ్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలి" అని స్పష్టం చేశారు.

**రైతులకు సకాలంలో ఎరువులు అందాలి**
స్థానిక ఆగ్రో సేవా కేంద్రాన్ని సందర్శించి రికార్డులను, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా యూరియా పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

**గ్యాస్ కొరతపై ఆందోళన వద్దు**
జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు సరిపడా ఉన్నాయని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించినా లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## తోఫా పంపిణీ చేసిన 8వ వార్డ్ కౌన్సిలర్

**టీ మీడియా, మార్చి 20,పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణంలోనీ 8వ వార్డ్ లో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో భాగంగా 8వ వార్డుకు చెందిన నిరుపేద ముస్లిం మహిళలకువార్డ్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జామి మసీదు, అధ్యక్షులు ఎండి అప్సర్, కాంగ్రెస్ నాయకులు షకీల్ ,మాజీ కౌన్సిలర్ సత్యనారాయన ,మైనార్టీ నాయకులు అక్రమ్ అసాద్ ,అఫ్జల్ ,షకీల్, సోహన్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ తోఫా పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా ,మార్చి 20 ,పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణంలో రంజాన్ చివరివారం పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రంజాన్ తోఫా'ను అందజేస్తోందని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు . 9వ వార్డు లబ్ధిదారులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని మతాల పండుగలను గౌరవించడం పేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పవిత్ర రంజాన్ మాసంలో క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని పట్టణ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి మున్సిపల్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, బాలరాజు, బండమీది నరసింహ, అసాద్ కురుమూర్తి, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ

**టి మీడియా, మార్చి 20,వెల్గటూర్:**
రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని కిషన్ రావ్ పేట గ్రామ ముస్లిం సోదరీమణులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'రంజాన్ తోఫా' (కానుకలను) పంపిణీ చేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్,ఉప సర్పంచ్ అల్లునూరి సతీష్ పాల్గొని ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పండుగలు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకలని కొనియాడారు. పేద,ధనిక అనే తేడా లేకుండా గ్రామంలోని ముస్లిం సోదరులందరూ ఈ పవిత్ర మాసాన్ని భక్తిశ్రద్ధలతో, సంతోషంగాజరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ చిన్న కానుకనుఅందజేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమం లో భాగంగాఉప సర్పంచ్ అల్లునూరి సతీష్ మాట్లాడుతూ,గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి పండుగలోనూ ప్రజలందరినీభాగస్వాములను చేయడం సంతోషంగా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,స్థానిక నాయకులు ముస్లిం మహిళలు పాల్గొన్నారు. తమకు అండగా నిలిచి కానుకలు అందజేసిన సర్పంచ్,ఉప సర్పంచ్ పాలకవర్గానికి ముస్లిం సోదరీమణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## స్కూల్స్ నిర్మాణంలో కుంభకోణం

- మాజీ మంత్రి హరీశ్‌రావు

**టీ మీడియా,మార్చి20,హైదరాబాద్ బ్యూరో :**
వృద్ధులకు రూ.4 వేలు పింఛను ఇస్తారేమో అని చూశామని, కానీ ఉన్నవాటిలోనే కోత పెట్టారని బీఆర్?ఎస్? డిప్యూటీ ఫ్లోర్? లీడర్ హరీశ్?రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తలసరి ఆదాయ వృద్ధి 12.1 శాతం ఉండేదని, ఇప్పుడు 10.2 శాతానికి పడిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పరిపాలన వైఫల్యం వల్లే తలసరి ఆదాయం తగ్గిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి 12.50 శాతం ఉండేదన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో 10.07 శాతానికి తగ్గిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానిది క్యూర్, ప్యూర్, రేర్ విధానం కాదని పక్కా చోర్ విధానమని హరీశ్?రావు మండిపడ్డారు. కాంగ్రెస్‌కు మూడు ముక్కలాట తప్ప ప్రజలపై ప్రేమ లేదని ఆరోపించారు. ఈ బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ చేతగానితనం అర్థమైందని అన్నారు. పారిశ్రామికవేత్తలపై తుపాకులు పెట్టి వసూళ్లకు పాల్పడితే పెట్టుబడులు వస్తాయా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఇండస్ట్రియల్ హబ్, పూర్తిగా కరెప్షన్ హబ్‌గా మారిందని పేర్కొన్నారు.ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, అసెంబ్లీ వేదికగా ఇంత పచ్చి అబద్ధాలు మాట్లాడిన ప్రభుత్వం భారతదేశంలో ఏదీ లేదని హరీశ్?రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అబద్ధాన్ని 100 సార్లు చెప్పి దానిని నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీకి రూ.2,500 కోట్లు బకాయిలు పెట్టారని తెలిపారు. ఉచిత బస్సు వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందని చెబుతున్నారని అలా అయితే గత రెండేళ్లలో అప్పులు ఎందుకు చేశారు? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని బస్టాండ్లను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారని గుర్తుచేశారు.



**భారీ కుంభకోణం జరుగుతోంది**
యంగ్? ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో భారీ కుంభకోణం జరుగుతోందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రిటైర్డ్ అధికారులను పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి పెద్ద స్కాంకు తెరలేపారని అన్నారు. గడువు పెంచుతూ అక్రమాలకు పాల్పడుతున్న ఆయన నాలుగైదు స్కూళ్లతో రూ. వెయ్యి కోట్ల వరకు ప్యాకేజీలు చేసి టెండర్లు తన అనుయాయులకు కట్టబెట్టారని ఆక్షేపించారు. సీఎంకు దగ్గరగా ఉండే బీజేపీ నేతల కంపెనీలు కూడా ఒకటి, రెండు ఉన్నాయని వివరాలు అన్నీ అసెంబ్లీలో బయటపెడతామన్నారు.

**అన్ని టెండర్లు ఎక్సెస్?కే ఎలా?**
ఇప్పటి వరకు 76 పాఠశాలలు టెండర్లు పూర్తయ్యాయన్న హరీశ్‌రావు ప్రతి టెండర్ ఎలా ఎక్సెస్ అయ్యిందని ప్రశ్నించారు. మధిరలో 4.96, కొడంగల్ లో 4.95, హుజూర్?నగర్ లో 4.95, హుస్నాబాద్?లో 4.95, కొల్లాపూర్?లో 4.77, వరంగల్ ఈస్ట్?లో 4.77, నల్గొండలో 4.87, ఖమ్మంలో 4.95, ములుగులో 4.95, వికారాబాద్?లో 4.89, మంథనిలో 4.89,




## ముంబై ప్రెస్ క్లబ్‌కు 'గ్యాస్ బాంబు' బెదిరింపు

**టీ మీడియా,మార్చి20,ముంబై:**
ముంబై ప్రెస్ క్లబ్ప్రాం గణంలో గ్యాస్ బాంబులు అమర్చామని, అవి శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు పేలిపోతాయని పేర్కొంటూ ఒక బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. సమాచారం అందుకున్న భద్రతా సంస్థలు ఆ భవనంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. అయితే అనుమానాస్పదంగా ఏమీ లభించలేదని పోలీసులు తెలిపారు. నీరజా అజ్మల్ ఖాన్‌గా తనను తాను పరిచయం చేసుకున్న ఆ ఈమెయిల్ పంపిన వ్యక్తి, ఆ సందేశంలో రాజకీయపరమైన వ్యాఖ్యలు కూడా చేశారని ఒక పోలీసులు పేర్కొన్నారు. అధికారి తెలిపిన వివరాల ప్రకారం, బాంబు బెదిరింపు ఈమెయిల్ గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు, ఇతర భద్రతా సంస్థలు దక్షిణ ముంబైలోని ప్రెస్ క్లబ్ భవనంలో గాలింపు చర్యలను ప్రారంభించాయి.

## కేరళ సీఎం విజయన్ ఆస్తుల విలువ కోటి రూపాయలే

**టీమీడియా,మార్చి20, కన్నూరు :**
కేరళ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ తనకు రూ.1 కోటికిపైగా విలువ చేసే స్థిర, చరాస్తులే ఉన్నాయని ప్రకటించారు. ఆయన గురువారం రోజు ధర్మదామ్ అసెంబ్లీ స్థానంలో సమర్పించిన నామినేషన్ పేపర్లలో ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు రూ.45 లక్షలకుపైగా విలువ చేసే చరాస్తులు ఉన్నాయన్నారు. ఇందులో 80 గ్రాముల బంగారం, బ్యాంకు డిపాజిట్లు, కంపెనీల షేర్లు ఉన్నాయని తెలిపారు. కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలోనూ తనకు వాటాలు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.ఇక రూ.56 లక్షలు విలువైన స్థిరాస్తులు ఉన్నాయని విజయన్ చెప్పారు. ఇందులో ఒక ఇంటితో పాటు పథిరియాడ్ అంసోమ్ గ్రామంలో 78 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నాయన్నారు. తనకు, తన భార్యకు ఎలాంటి అప్పులూ లేవని ఆయన స్పష్టం చేశారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో తనకు రూ.5.33 లక్షల ఆదాయం, తన భార్యకు రూ.5.77 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. 2016 నుంచి ఇప్పటివరకు, పదేళ్ల పాటు కేరళ సీఎంగా వ్యవహరించిన పినరయి విజయన్‌కు కేవలం 1 కోటి రూపాయల ఆస్తులే ఉండటం గమనార్హం.



**సీఎం విజయన్ అఫిడవిట్‌లోని కీలక అంశాలివీ**
1963లో థలస్సెరీలోని ప్రభుత్వ బ్రెన్నన్ కాలేజీలో సీఎం విజయన్ ఇంటర్ చేశారు. ఆయనపై 6 పోలీసు కేసులు ఉన్నాయి. వీటిలో ఒక అవినీతి నిరోధక చట్టం కేసు, మరొక ఈడీ కేసు ఉన్నాయి. 1995లో కేరళలోని పల్లివాసల్, సెంగులం, పన్నియర్ హైడ్రో ఎలక్ట్రిక్ విద్యుత్ స్టేషన్ల పునరుద్ధరణ కాంట్రాక్టును కెనడా కంపెనీ ఎస్ఎన్‌సీ - లావాలిన్‌కు అప్పగించారు. ఆ కాంట్రాక్టు కేటాయింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.374.5 కోట్ల నష్టం జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో కేరళ విద్యుత్ శాఖ మంత్రిగా వ్యవహరించిన విజయన్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. ప్రస్తుతం దీనిపై తుదితీర్పు భారత సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్ దశలో ఉంది. మౌలిక వసతుల ప్రాజెక్టులకు భూసేకరణ కోసం కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్‌బీ) ద్వారా మసాలా బాండ్ ఫండ్స్‌ను వినియోగించారనే అభియోగాలపై ఈడీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది. దీనిపై విజయన్‌కు ఈడీ షోకాజ్ నోటీసును జారీ చేసింది. కానీ దానిపై కేరళ హైకోర్టు స్టే విధించింది.

**ధర్మదామ్ బరిలో మూడోసారి**
ధర్మదామ్ అసెంబ్లీ స్థానం నుంచి సీఎం విజయన్ పోటీచేస్తుండటం ఇది మూడోసారి. ఆయన గతంలో కుథుపారంబ స్థానం నుంచి మూడుసార్లు, తలిపారంబ స్థానం నుంచి ఒకసారి పోటీచేశారు. ధర్మదామ్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా వీపీ అబ్దుల్ రషీద్, బీజేపీ అభ్యర్థిగా కే రంజిత్ బరిలోకి దిగారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీపీ అబ్దుల్ రషీద్ వ్యవహరిస్తున్నారు.

**త్రిముఖ పోరుకు రంగం సిద్ధం**
కేరళలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ మార్చి 23న ముగియనుంది. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 26 వరకు ఛాన్స్ ఉంది. ఏప్రిల్ 9న పోలింగ్, మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతాయి. ఈసారి రాష్ట్రంలో త్రిముఖ పోరు జరగబోతోంది. ప్రస్తుతం సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) కూటమి, కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) కూటమి బలంగా ఉన్నాయి. బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమి కూడా బలమైన పోటీ ఇచ్చేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. కమలదళంలో రాజీవ్ చంద్రశేఖర్, వి.మురళీధరన్ లాంటి కీలక నేతలు ఉన్నారు.

## ఈ కుటుంబానికి ఎల్పీజీ సిలిండర్‌తో పనిలేదు

- 4 దశాబ్దాలుగా 'గోబర్ గ్యాస్'తోనే వంట

**టీమీడియా,మార్చి20, నెల్లూరు :**
ప్రస్తుత రోజుల్లో గ్యాస్ సిలిండర్ ధర పెరిగితే సామాన్యుడి గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. యుద్ధ మేఘాల వల్ల గ్యాస్ కొరత ఏర్పడి, సిలిండర్ బుకింగ్ గడువు ఏకంగా 45 రోజులకు పెరిగిన ఈ క్లిష్ట సమయంలో కూడా నెల్లూరు జిల్లా సంగం మండలం, దువ్వూరు గ్రామానికి చెందిన జిలుముడి వెంకటకృష్ణారెడ్డి కుటుంబం మాత్రం చాలా ప్రశాంతంగా ఉంది. కారణం? గత 42 ఏళ్లుగా వారి ఇంట్లో వెలుగుతున్న 'గోబర్ గ్యాస్' జ్వాలే!



**1984లో మొదలైన ప్రయాణం**
పాత రోజుల్లో వంట కోసం కట్టెలు, బొగ్గులే దిక్కు. ఆ తర్వాత గ్యాస్ కనెక్షన్లు వచ్చినా, అవి కేవలం పట్టణాలకే పరిమితం. పైగా ఒక కనెక్షన్ కావాలంటే ఎందరో సిఫార్సు ఉండాల్సి వచ్చేది. సరిగ్గా అదే సమయంలో, అంటే 1983లో అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 'గోబర్ గ్యాస్' తయారీని ఒక ఉద్యమంలా ప్రోత్సహించింది. ఆ పిలుపును అందుకున్న వెంకట కృష్ణారెడ్డి, 1984లోనే తన ఇంట్లో గోబర్ గ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకున్నారు.

**శ్రమ తక్కువ ఫలితం ఎక్కువ**
10 అడుగుల లోతులో బావి వంటి నిర్మాణాన్ని తవ్వి, దానిపై ఇనుప డ్రమ్మును ఏర్పాటు చేసి ఈ ప్లాంట్‌ను నిర్మించారు. కేవలం 2 గేదెల పేడతో రోజూ వంటకు సరిపడా గ్యాస్ లభిస్తుంది. కాలక్రమేణా అందరూ సౌకర్యం కోసం ఎల్‌పీజీ సిలిండర్ల వైపు మళ్లినా, వెంకటకృష్ణారెడ్డి మాత్రం తన ప్లాంట్‌ను వదిలిపెట్టలేదు. కాలం మారింది, ప్రభుత్వాలు మారాయి, ఆయన ఇంటి పొయ్యి మాత్రం అదే గోబర్ గ్యాస్‌తో నిరంతరాయంగా వెలుగుతూనే ఉంది.
**అందరికీ ఆదర్శం** : "ప్రపంచంలో గ్యాస్ కొరత ఉన్నా, ధరలు ఆకాశాన్ని తాకినా మాకు ఆ చింత లేదు. మా 2 గేదెలు మాకు వంట గ్యాస్‌ను, పొలానికి ఎరువును ఇస్తున్నాయి" అని ఆయన గర్వంగా చెబుతారు. సిలిండర్ల కోసం క్యూ కట్టే పని లేకుండా, రూపాయి ఖర్చు లేకుండా 42 ఏళ్లుగా స్వయం సమృద్ధిని సాధిస్తున్న ఈ కుటుంబం, నేటి తరానికి ఒక గొప్ప పాఠం. ప్రకృతి ఇచ్చే వనరులను వాడుకుంటే, సంక్షోభాల సమయంలో కూడా గుమ్మం బయట ఏం జరుగుతుందో అన్న భయం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చని వెంకటకృష్ణారెడ్డి నిరూపిస్తున్నారు.

## జూనియర్ కాలేజీల్లో కొత్తగా మధ్యాహ్న భోజనం

**టీ మీడియా ,మార్చి 20 ,హైదరాబాద్:**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజనం పథకాన్ని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థుల సంక్షేమం కోసం తాము చేపడుతున్న చర్యలలో నూతన అధ్యాయానికి నాంది అన్నారు.2026-27 విద్యా సంవత్సరం నుండి, ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్వరకు చదువుతున్న విద్యార్థుల కోసం, నాణ్యమైన పోషకాహారంతో కూడిన అల్పాహార పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



ఈ అల్పాహార కార్యక్రమం కింద, ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి జావ అందిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.ఈ చారిత్రాత్మకమైన కార్యక్రమం పోషకాహార, ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే, తెలంగాణలో ఏ బిడ్డ కూడా ఖాళీ కడుపుతో పాఠశాల రోజును ప్రారంభించకూడదని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ఇది ఒక చారిత్రాత్మక సంస్కరణ అన్నారు. ఈ అల్పాహార పథకం కేవలం శరీరాలకు పోషణనే కాకుండా, తెలంగాణ భవిష్యత్తుకు కూడా పోషణను అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు

- ఇంటర్ వరకూ ఒకే విద్యా విధానం
- కమిషన్ నివేదికే ఫైనల్ కాదు
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా,మార్చి20,హైదరాబాద్ బ్యూరో :** ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తుకే మైలురాయి వంటిదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యానికి బడ్జెట్‌లో పెద్ద పీట వేశామని, అన్ని రంగాలు, అన్ని వర్గాలకు నిధులు కేటాయించామని తెలిపారు. జూన్? నుంచి ప్రతి కుటుంబానికి ఇందిరా కుటుంబ జీవిత బీమా ద్వారా రూ.5 లక్షల పరిహారం ఇస్తామన్నారు. విద్యారంగ సంస్కరణలకు, ప్రజారోగ్య సంరక్షణకు అధిక నిధులు కేటాయించామన్నారు. విలేకరులతో నిర్వహించిన చిట్?చాట్?లో ఆయన ముచ్చటించారు.

జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్ర విద్యావిధానంలో మార్పులుంటాయని చెప్పారు. ప్రీ ప్రైమరీ నుంచి ప్లస్ టూ వరకు ఒకేచోట చదివేలా విద్యావిధానం ఉంటుందన్నారు. విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తెస్తున్నామని, వాటిపై కమిటీ అధ్యయనం చేస్తోందని తెలిపారు. విద్యావ్యవస్థలో మార్పులపై కమిషన్ నివేదికే ఫైనల్ కాదని చెప్పారు. జాతీయస్థాయి అధ్యయనం తర్వాత విద్యావ్యవస్థలో మార్పులుంటాయని స్పష్టం చేశారు.

### మూసీ విషయంలో వెనుకాడేదే లేదు

మూసీ పునరుజ్జీవం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాధితులను మాత్రం ఆదుకుంటామని తెలిపారు. మూసీ అభివృద్ధికి అప్పులు ఇచ్చేందుకు ఏడీబీ సిద్ధంగా ఉందన్న ఆయన డీపీఆర్ సాంకేతిక నిపుణుల ద్వారానే తయారవుతోందని పేర్కొన్నారు. మూసీ డీపీఆర్ పూర్తయ్యాక నిధుల కోసం కేంద్రానికి దరఖాస్తు చేస్తామన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని కాకపోతే నిధులను రాష్ట్రప్రయోజనాలకు ఉపయోగించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాలేదు కానీ రూ.44 వేల కోట్ల అప్పు చెల్లించినట్లు చెప్పారు. ఆర్థిక వెసులుబాటు చూసుకొని గ్యారంటీలు అమలు చేస్తున్నామని హరీశ్, కేటీఆర్, కేసీఆర్‌కు ఏం చెప్పినా చెవుటోడి ముందు శంకం ఊదినట్లేనని ఎద్దేవా చేశారు.

### ఏ ఏజెన్సీతోనైనా విచారణకు సిద్ధం

అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారని, అందువల్లే ఆయన అసెంబ్లీకి రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిల్ట్ పాలసీ, టీడీఆర్ భూబదలాయింపుపై సవాలు విసిరానన్న సీఎం ఏ ఏజెన్సీతోనైనా విచారణకు సిద్ధమని కేటీఆర్, హరీశ్‌కు సవాల్ చేసినట్లు గుర్తుచేశారు. హిల్ట్ పాలసీ వల్ల రూ.5 లక్షల కోట్ల అవినీతి జరిగిందనడం సరికాదని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అందులో నుంచి రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకే చెల్లించామన్నారు. తాము తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే వాడుకున్నట్లు చెప్పారు. ఫోన్‌ట్యాపింగ్ విషయంలో చట్ట ప్రకారమే ముందుకెళ్తామన్న ఆయన అలా వెళ్తేనే రేపు కోర్టులో కేసు నిలుస్తోందని వ్యాఖ్యానించారు.

### కేసు కొట్టేసినట్లు దుష్ప్రచారం

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు 20 నెలలు అందుబాటులో లేరని ఆ కారణంగానే 20 నెలలు ఆలస్యమైందన్నారు. ప్రభాకర్‌రావు అందుబాటులోకి వచ్చాక విచారణ వేగంగా కొనసాగుతోందని, సుప్రీంకోర్టులో ఫోన్‌ట్యాపింగ్ కేసు ఇంకా విచారణకే రాలేదని స్పష్టం చేశారు. చక్రధర్‌గౌడ్ కేసు కొట్టేస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు కొట్టేసినట్లు ప్రచారం చేశారని మండిపడ్డారు. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జీఎస్టీ వసూళ్లు గడిచిన రెండు నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయన్నారు.

### ఒకటే అనడానికి ఇదే నిదర్శనం

ఈ మధ్య పోలీసులపై కాల్పులు జరిగినా బీజేపీ నేతలు ఏ మాత్రం స్పందించలేదని సీఎం ప్రశ్నించారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా బీజేపీ నేతలు మాట్లాడట్లేదని ఆక్షేపించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

### సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే పార్టీ

అధిష్ఠానం ముఖ్యమంత్రిని ఎంపిక చేస్తుందని, కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ఏ పదవి అయినా చేపట్టే వెసులుబాటు స్వేచ్ఛ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆశించిన వారికి అభ్యంతరం చెప్పడం కానీ, అడ్డుకోవడం కాని జరగదని అన్నారు. జీవన్ రెడ్డి విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్‌లను అడగాలని తోసిపుచ్చారు. ఆపరేషన్ కగార్ అనేది కేంద్రం తీసుకున్న నిర్ణయమని, మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి రావాలని, భద్రత కల్పిస్తామని మాత్రమే విజ్ఞప్తి చేశానన్నారు.



## మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**టీ మీడియా. మార్చి 17. దేవరకద్ర :** దేవరకద్ర పట్టణం లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల,కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుషబ్బు గుప్తా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా జ్వరంతో చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులను కలెక్టర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో పరిశుభ్రతపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా కొనసాగించాలని, ఆసుపత్రి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ భూభారతి దరఖాస్తులు, భూముల సర్వే, తదితర విషయాల గురించి అధికారులతో సమీక్షించారు. ఏవైనా దరఖాస్తులు 60 రోజులకంటే ఎక్కువ పెండింగ్లో ఉన్నాయా అని అడుగగా, తహశీల్దార్ ఏమి లేవని అన్నారు. ఈ సందర్భంగా కుల, ఆదాయ ధృవపత్రాల జారీ విషయంలో ఎలాంటి పెండింగులు ఉండకుండా వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఫోటోలు ఆప్ లో క్యాప్చర్ యడం లో నిర్లక్ష్యం వహించిన దేవరకద్ర మున్సిపాలిటీ మేనేజర్ కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఎం.పి.డి.ఓ శ్రీనివాస రావు, వైద్యాధికారులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్లు స్పందించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 20,పెబ్బేరు :** శుక్రవారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామంలో గత ప్రభుత్వం లో దళితులకు మంజూరైన 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు బిల్లులు మంజూరు కాక అసంపూర్తిగా నిలిపిన కాంట్రాక్టర్ విచారణ చేపట్టిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు పాతపల్లి చేరుకున్న గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విటోభ ఏఈ మున్నాజి కాంట్రాక్టర్ షణ్ముఖ అసంపూర్తిగా ఉన్న ఇళ్ళను పరిశీలించారు మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు ఈ నిర్మాణాలను ఇందిరమ్మ ఇళ్ల కిందికి మార్చి ప్రభుత్వం చొరవతో నిర్మాణాలను పూర్తి చేయాలని పిడి ఏఈ కాంట్రాక్టర్ లతో తెలిపారు ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ది దారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో సిసి రోడ్లు

**టీ మీడియా, మార్చి 20, నర్వ :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లోని నర్వ, ఎంజి ఎన్‌ఆర్‌ఈజీఎస్ లంకల్, యాంకీ,ఎల్లంపల్లి, లక్కరదొడ్డి గ్రామాలలో ఎంజి ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ ఆదేశాలతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కృషివలన నర్వ మండల బీజేపీ అధ్యక్షుడు అజిత్ సింహ రెడ్డి ఆధ్వర్యంలో పై గ్రామాలలో సీసీ రోడ్డు పనులకు ఆయా గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సమక్షంలో ముఖ్య అతిథిగా భూమి పూజ కార్యక్రమాలకు హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు , పదాధికారులు మండల నాయకులు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రంజాన్ తోఫా పంపిణీ సర్పంచ్ ఉప సర్పంచ్

**టీ మీడియా, మార్చి 20, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య ఉప సర్పంచ్ నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మానవాళికి హితాన్ని బోధించే పండగ రంజాన్ అని. ఇది ద్వేషాన్ని రూపుమాపి సోదర భావాన్ని పెంచుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.



## క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ వి జె ఆర్ ఫౌండేషన్

**టీ మీడియా, మార్చ్ 17, ఆత్మకూర్ :** నారాయణపేట జిల్లా మండలం లో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడల పట్ల తన అభిమానాన్ని చాటుకున్న వర్కటం జగన్నాథ్ రెడ్డి,వర్కటం అంజనా రెడ్డి. వారి కృషితో ఈ యువ ఆటగాళ్లు తమ క్రికెట్ ప్రయాణంలో మరో అడుగు ముందుకు వేస్తున్నారు. గతంలో మక్తల్ ప్రాంతానికి చెందిన టి.జాహ్నవి కి నెట్స్ ప్రాక్టీస్, క్రికెట్ కిట్ అందించి సహాయం చేశారు. ఈరోజు ఆమె హైదరాబాద్ అండర్ -19 జట్టుకు ఆడుతూ గర్వకారణంగా నిలుస్తోంది. అలాగే హైదరాబాద్ మహిళా క్రికెట్‌లో రాణిస్తున్న ఈ యువ క్రీడాకారిణులను వర్కటం జగన్నాథ్ రెడ్డి వర్కటం అంజనా రెడ్డి శాలువాలతో సత్కరించి, ప్రోత్సాహంగా ఒక్కొక్కరికి రు.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఎం మ్ . శివాని గౌడ్ -- హైదరాబాద్ యు -23, రైట్ హ్యాండ్ బ్యాటర్ ( ఆర్ హెచ్ బి ), రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్ ( ఆర్ ఓ ఎస్ ), అక్షిత గౌడ్ -- హైదరాబాద్ యు -19, రైట్ హ్యాండ్ బ్యాటర్ ( ఆర్ హెచ్ బి ), రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్ ( ఆర్వోఎస్ )టి జాహ్నవి -- హైదరాబాద్ యు -19, రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ ( ఆర్ ఏ ఎఫ్ ) జయ కాత్యాయని-- హైదరాబాద్ యు -19, రైట్ హ్యాండ్ బ్యాటర్ రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్ తణ్మయి -- హైదరాబాద్ యు -19, రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్,ఈ యువ ఆటగాళ్లు భవిష్యత్తులో భారతదేశానికి ఆడే స్థాయికి చేరుకోవాలని వీ జె ఆర్ ఫౌండేషన్ , వర్కటం జగన్నాథ్ రెడ్డి వర్కటం అంజనా రెడ్డి గ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలోని ఏ క్రీడాకారునికైనా ఏ క్రీడలోనైనా తమ సహకారం ఉంటుందని తెలిపారు.



## బహుమతుల ప్రదానం చేసిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా ,మార్చి 20,పెబ్బేరు :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు పట్టణంలోని 12వ వార్డులో నిర్వహించిన గుడి ప్రీమియర్ లీగ్ (జి పి ఎల్)తొమ్మిదో ఎడిషన్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆయన ట్రోఫీతో పాటు నగదు బహుమతులను అందజేశారు. రెండు రోజులుగా ఉత్సాహంగా సాగిన ఈ టోర్నీలో పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి ఫైనల్ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేత రానా రైడర్స్ జట్టును రన్నరప్ లారా లయన్స్ జట్టును చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడానికే ఇటువంటి లీగ్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కటికల ఆనందు లక్ష్మి రణధీర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి బుర్రమోని రాములు యాదవ్ భాను పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**టీ మీడియా, మార్చి 20, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం చిన్న గుంటపల్లె గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. టోర్నమెంట్ చివరి రోజు బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన మణిగిల్ల టీం కు 40,000/- రూపాయల నగదును, షీల్డ్ ను చిన్నారెడ్డి బహుకరించారు. రన్నర్ ఆఫ్ గా నిలిచిన చిన్నగుంటపల్లె టీంకు 25,000/- రూపాయల నగదును,షీల్డ్ ను చిన్నారెడ్డి బహుకరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రికెట్ కు ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ ఉందని ,ప్రపంచ క్రికెట్ టోర్నమెంట్ లో భారత మహిళా జట్టు, భారత పురుషుల జట్టు ప్రపంచ విజేతలుగా నిలిచారని అన్నారు. భారతదేశంలో నిర్వహిస్తున్న ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ వల్ల గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయస్థాయిలో ఆడే విధంగా ఐపీఎల్ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒలంపిక్స్ క్రీడలను కూడా రాష్ట్రంలో నిర్వహించాలని కోరుతున్నారని అన్నారు. ఒలంపిక్స్ లో భారతదేశ క్రీడాకారులు పథకాలు సాధించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించి ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేస్తుందని అన్నారు. క్రీడాకారులు స్నేహభావంతో మెలిగి క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. క్రీడాకారులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి గారు వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ తీసుకువచ్చే ఈ నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చిన్న గుంటపల్లె వివేకానంద యూత్ నిర్వహించే స్వచ్ఛమైన కార్యక్రమాలను తెలుసుకొని వివేకానంద యూత్ ను,టోర్నమెంట్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి మండల్ మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, ఎత్తం చరణ్ రాజ్, వనపర్తి మండల్ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు ఎత్తం పెద్ద కోటయ్య, పాండురావు, బాలచంద్రి, రఘు, సిరివాటి సురేష్, రాంజీ నాయక్, శివకుమార్, చంద్రకాంత్, భాస్కర్, లక్ష్మయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహితకు సన్మానం

**టి మీడియా,మార్చి 20, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన 'తెలంగాణ వాణి' పాత్రికేయుడు సుంచు మల్లేశంకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఇటీవల ఆయన ప్రతిష్టాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ధర్మారంలో ఆయనను స్థానిక పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. స్థానిక మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఐజేయు మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సహచర విలేకరులు మల్లేశంను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తదానంతరం పాత్రికేయులు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో ఉంటూ ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న పాత్రికేయులకు జాతీయస్థాయి అవార్డులు రావడం గర్వకారణమని కొనియాడారు. మల్లేశం కృషిని అభినందిస్తూ,ఈ అవార్డు ఇతరయువపాత్రికేయులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం స్వామి రెడ్డితో పాటు మండల పాత్రికేయులు కొత్తపల్లి శ్రీనివాస్,ఆశనవేణి రాజ్ కుమార్,గూడూరి లక్ష్మణ్, చిగిరి మల్లేశం,ఏదుల్ల ప్రభాకర్,మదన్మోహన్, ప్రవీణ్, తాళ్ల మధుకర్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ ఎంపి రావుల

**టీ మీడియా ,మార్చి 20 ,పెబ్బేరు :** శుక్రవారం పెబ్బేరు పట్టణంలోనీ జామే మసీదునందు ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీ ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి ఉపవాస దీక్ష పరులకు ప్రతి సంవత్సరం లాగే పెబ్బేరు జామా మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు మత పెద్దల ఆశీషులు తీసుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.మత పెద్దలు ప్రతి సంవత్సరం అనవాయితీగా రావుల ఇఫ్తార్ విందు ఇవ్వడాన్నిహర్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు చివరిగా జామే మజీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేసారు ముస్లిం సోదరులు ఆత్మీయ పలకరింపుతో సంప్రదాయ దుస్తులతో రావుల చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో సకల జనులు సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన దీక్షలు చేస్తారని కొనియాడారు.పండుగలు ప్రజలలో ఐకమత్యాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమములో జెడ్ పి వైస్ చైర్మన్ వామన గౌడ్ మాజీ జెడ్ పి టి సి విశ్వేశ్వర్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి మండల పట్టణ అధ్యక్షులు వనం.రాములు దిలీప్ రెడ్డిఎం రాజశేఖర్ ఎద్దుల సాయి కుమార్ కౌన్సిలర్స్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ధన్నారంలో వైభవంగా జాతర

**టీ మీడియా మార్చి 20, టేక్మాల్ ప్రతినిధి:** ధన్నారం గ్రామ శివారులో వెలసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన జాతర బండ్ల ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బండ్ల ఊరేగింపు: ఆలయ ఆవరణలో ఎంతో కోలాహలంగా జాతర బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్న ఈ పండుగను ఐదు గ్రామాల ప్రజలు కలిసికట్టుగా, భక్తిప్రపత్తులతో జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లత శ్రీనివాస్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు మొక్కులు తీర్చుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ఈరోజు పూజారిని తెలుసుకొని 60 సంవత్సరాల కిందట ఎప్పుడో పూర్వీకంలో ఇక్కడ వెలిసిన ఈ శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రత్యేకత తెలుసుకొని తెలియజేయడం జరిగింది అలాగే ఇక్కడ కుస్తీ పోటీలు కూడా జరగడం జరిగింది దాని గురించి ఇంకొంతగా వివరాలు తెలియాల్సి ఉంది తెలిసిన తర్వాత ఆ వివరాలను కూడా ప్రత్యేకంగా తెలియపరుస్తాను



## 'తెలంగాణ ప్రజా జాగృతి' కవిత కొత్త పార్టీ

ఫిబ్రవరి 27న విచారణ సందర్భంగా దిల్లీ హైకోర్టుకు పేర్కొన్నారు. ఆ సమయంలో కవిత తరఫు ముఖ్య న్యాయవాది ఆసుపత్రిలో ఉన్నందున విచారణను వాయిదా వేయాలని కోరడంతో కేసు మార్చి 19కి వాయిదా పడింది. అదే పిటిషన్? గురువారం మరోసారి విచారణ చేపట్టింది.

### ముగిసిన విచారణ

కవిత కొత్త పార్టీ అంశంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈసీకి దిల్లీ హైకోర్టు సూచించింది. కవిత దరఖాస్తులో లోపాలున్నాయని గతంలో ఈసీ కోర్టుకు చెప్పగా, లోపాలన్నీ సరిచేసినట్లు కవిత తరఫు న్యాయవాదులు ఇవాళ కోర్టుకు తెలిపారు. సాంకేతిక తప్పులు సరిచేసి ఈసీకి మళ్లీ దరఖాస్తు చేశామన్నారు. దీంతో ఈసీ కవిత కొత్త పార్టీ దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామనడంతో దిల్లీ హైకోర్టు విచారణ ముగించింది.

### మంచి ముహూర్తం చూసుకుని కొత్త పార్టీ ప్రకటిస్తా

తన కొత్త పార్టీ అజెండాపై కసరత్తు జరుగుతోందని, మంచి ముహూర్తం చూసుకుని కొత్త పార్టీ ప్రకటిస్తానని కవిత తెలిపారు. పార్టీ ప్రారంభించినప్పుడే అజెండా, లక్ష్యాలు ప్రకటిస్తానని, డాడీ, మోడీ, చిన్న మోడీపై నా పోరాటం ఉంటుందని ప్రకటించారు. సామాజిక తెలంగాణ ధ్యేయంతో సర్వోదయ తెలంగాణ దిశగా ముందుకెళ్తామని, గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాన్ని లోతుగా అధ్యయనం చేస్తున్నామని అన్నారు. తనకు ఎవరితోనూ రాజీ లేదని, అందరితో పోరాటమేనన్న ఆమె కొత్త రాజకీయాలు చేస్తామని, సంకీర్ణ, రెయిన్‌బో రాజకీయాలు అవసరమని అన్నారు. భావసారూప్యత కలిగిన వారు, కలిసి వచ్చేవారితో కలిసి పోరాటం చేస్తామని, బీఆర్ఎస్‌తో తన అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా వాడుకుంటున్నారని చెప్పారు. పార్టీ ప్రకటనకు ముందే జాతీయ నేతలను కలిసే అంశాన్ని ఆలోచిస్తున్నానని అన్నారు. పార్టీ కార్యాలయం కోసం అనువైన స్థలాన్ని అన్వేషిస్తున్నామని, అన్ని జిల్లాల్లో తమ పార్టీ ప్రభావం ఉంటుందని, యువత, మహిళలు, ఉద్యమంలో పని చేసిన వారికి అవకాశం ఇస్తామని ప్రకటించారు.

## కేరళ అసెంబ్లీ ఎన్నికలు

ఒకసారి పోటీ చేశారు. 2016 నుంచి ధర్మదం నుంచి వరుసగా పోటీ చేస్తూ విజయాలు సాధించారు. ఇక పతనపురం గాంధీ భవన్?లో నివసిస్తున్న వృద్ధ మహిళలు సీఎం నామినేషన్ డిపాజిట్ కోసం విరాళం ఇవ్వడం విశేషం. ఇటీవల ధర్మదంలో ఎల్?డీ ఎఫ్ సమావేశంలో వారు ఈ మొత్తాన్ని విజయన్‌కు అందజేశారు.

### త్రిముఖ పోరు

ఈ ఎన్నికల్లో ధర్మదంలో త్రిముఖ పోరు నెలకొంది. విజయన్‌కు పోటీగా కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తరఫున వీపీ అబ్దుల్ రషీద్ బరిలో ఉన్నారు. బీజేపీ అభ్యర్థిగా కే రంజిత్ పోటీ చేస్తున్నారు.

### ప్రచారంలో విజయన్ జోష్

80 ఏళ్ల విజయన్ ఇప్పటికే రోడ్‌షోతో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఎల్?డీఎఫ్ ప్రభుత్వ అభివృద్ధి పనులను కొనసాగించేందుకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. రాష్ట్రం శాంతి, పెట్టుబడులకు అనుకూల వాతావరణంగా మారిందని పేర్కొన్న ఆయన, ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలతో ప్రభుత్వాన్ని దూషిస్తున్నాయని ఆరోపించారు. సంఘ్ పరివార్ అజెండాకు వ్యతిరేకంగా నిలిచిన ఏకైక ప్రభుత్వం ఇదేనని కూడా పేర్కొన్నారు.

### బీజేపీ రెండో విడత జాబితా విడుదల

మరోవైపు భారతీయ జనతా పార్టీ రెండో విడత అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. మొదటి జాబితాలో 47 మంది అభ్యర్థులు ఉండగా, ఈసారి 39 మంది అభ్యర్థులను ప్రకటించారు. తాజా జాబితాలో ఆరుగురు మహిళలకు చోటు కల్పించారు. ఇప్పటివరకు ప్రకటించిన 86 అభ్యర్థుల్లో మహిళల సంఖ్య 13గా ఉంది.

## చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ దాడి

ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. మరోవైపు సౌదీ అరేబియా తమ గగనతలంలోకి వచ్చిన నాలుగు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రకటించింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ ప్రజలు నౌరూజ్ పండుగను జరుపుకుంటున్న వేళ రాజధాని టెహ్రాన్‌పై భారీ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో పలువురు మృతిచెందినట్లు సమాచారం. ఇరాన్ మిలిటరీ కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేశామని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి. మరోవైపు అమెరికా కూడా పరిస్థితిని దగ్గరగా గమనిస్తూ సైనిక బలగాలను మోహరించేందుకు సిద్ధమైంది. అమెరికా పశ్చిమ తీరంలో నుంచి బయలుదేరిన బాక్సర్ యాంఫిబియస్ రెడీ గ్రూప్?లో ఆధునిక ఆయుధాలతో కూడిన యుద్ధ సామగ్రి ఉంది. గల్ఫ్ దేశాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం ఉంది.